మహిషాసురమర్దినిగా...



శ్రీకాకుళం కల్చరల్: బలగ కాలభైరవాలయంలో అమ్మవార్లు



శ్రీకాకుళం కల్చరల్: మొండేటివీధిలో మహిషాసుర మర్దినిగా లలితాదేవి



గార: శ్రీకూర్మం కూర్మనాథాలయంలో పుష్పాలంకరణలో వైష్ణవీదుర్గ



శ్రీకాకుళం కల్చరల్: నక్కవీధిలోని నూకాలమ్మతల్లికి అలంకరణ

దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అమ్మవారు బుధవారం మహిషాసురమర్దినిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయాలు, మండపాల్లో భక్తులు కుంకుమార్చనలు, హోమాలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

– సాక్షి నెట్‌వర్క్



శ్రీకాకుళం కల్చరల్: రాజరాజేశ్వరీ పీఠంలో అమ్మవారు



శ్రీకాకుళం కల్చరల్: నక్కవీధిలో మహిషాసురమర్దినిగా..

క్లుప్తంగా

దేవీ ఆశ్రమంలో ప్రత్యేక పూజలు



ప్రత్యేక అలంకరణలో రాజరాజేశ్వరీ అమ్మవారు

ఎచ్చెర్ల: కుంచాలకుర్మయ్యపేట గ్రామంలో ప్రత్యేక పూజలను శుక్రవారం నిర్వహించారు. ఇక్కడ ఉన్న రాజరాజేశ్వరీ అమ్మవారికి ప్రత్యేక జలాలతో అభిషేకాలను నిర్వహించి అలంకరించారు. అమ్మవారికి ఇష్టమైన నైవేద్యాలను సమర్పించి ఇక్కడ ఉన్న శ్రీచక్రాలు, మహామేరువు వద్ద కుంకుమ పూజలు చేశారు. దేవీ ఆశ్రమం పీఠాధిపతి బాలభాస్కరశర్మ భక్తులతో ప్రత్యేక పూజలను చేయించారు. భక్తులు అధిక సంఖ్యలో అమ్మవారిని దర్శించుకున్నారు.

ఎస్పీ నాయుడు సేవలు చిరస్మరణీయం

- మాజీ కేంద్ర మంత్రి డాక్టర్ కిల్లి కృపారాణి



ఎస్పీ నాయుడు విగ్రహానికి నివాళులర్పిస్తున్న కృపారాణి, తదితరులు

శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): నిరుపేద గిరిజన ప్రజలకు రూపాయికి వైద్యం అందించిన గొప్ప వ్యక్తి ఎస్పీ నాయుడు అని మాజీ కేంద్ర మంత్రి డాక్టర్ కిల్లి కృపారాణి అన్నారు. ఎస్పీ నాయుకుడు వర్ధంతి కార్యక్రమాన్ని కొత్త వంతెన రోడ్డులో బుధవారం నిర్వహించారు. పలువురు అనాథులు, చిన్నారులకు అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కృపారాణి మాట్లాడుతూ.. డాక్టర్లకు సేవాగుణం ఉండాలని, ఈ గుణాలన్నీ ఎస్పీ నాయుడుకి మెండుగా ఉండేవన్నారు. ఎంతో మంది నిరుపేదలకు వైద్యసేవల్ని అందించి మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించుకున్నారన్నారు. ఎస్పీ నాయుడుత సతీమణి సత్యవతి, కిల్లి రామ్మోహన్‌రావు, ప్రొఫెసర్ సీహెచ్ అప్పారావు, కొత్తకోట శ్రీనివాస్, నటుకుల మోహన్‌రావు, కణితి అప్పలనాయుడు, బాడాన దేవభూషణరావు, గుంట జ్యోతి, తదితరులు పాల్గొని ఎస్పీ నాయుడు విగ్రహానికి నివాళులర్పించారు.

పరామర్శ..



పాపాచారి కుటుంబాన్ని పరామర్శిస్తున్న మాజీ మంత్రి ధర్మాన ప్రసాదరావు

గార: మండలంలోని వమరవల్లి పంచాయతీ సుగ్గుదాలినాయుడపేట గ్రామానికి చెందిన విశ్రాంత ఉపాధ్యాయుడు కోటిరెడ్డి రెడ్డిబాబు ఇటీవల మృతి చెందారు. ఆ కుటుంబాన్ని మాజీ మంత్రి ధర్మాన ప్రసాదరావు బుధవారం పరామర్శించారు. రెడ్డిబాబు చిత్రపటానికి నివాళులర్పించారు. కొర్ని గ్రామానికి చెందిన ఉపాధ్యాయుడు ఎం.పాపాచారి ఇటీవల మృతి చెందడంతో ఆ కుటుంబాన్ని పరామర్శించారు. పరామర్శించిన వారిలో ఎంపీపీ గొండు రఘురామ్, పార్టీ అధ్యక్షుడు పీస గోవిందరాజులు, వైఎస్సార్ సీపీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు ముంజేటి కృష్ణమూర్తి, కొయ్యాన నాగభూషణం, శిమ్మ ధర్మరాజు, తమ్మిన అప్పలరాజు, తదితరులు ఉన్నారు.

వృద్ధులకు అండగా ఉంటాం

- జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి హరిబాబు



వృద్ధులకు వైద్య సేవలు అందజేస్తున్న వైద్యులు

శ్రీకాకుళం పాతబస్టాండ్: వృద్ధుల ఆరోగ్యం, ఆర్థిక భద్రత, సామాజికంగా మద్దతు అందించడంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని సంస్థ కార్యదర్శి కె.హరిబాబు తెలిపారు. జాతీయ, రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థల ఆదేశాల మేరకు, జిల్లా జడ్జి జునైద్ అహ్మద్ మౌలానా సూచనలతో సానా వీధిలోని మదర్ థెరీసా హోమ్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా హరిబాబు మాట్లాడుతూ వృద్ధుల విలువను, వారి అనుభవం, మార్గదర్శకత్వాన్ని ప్రశంసించారు. వృద్ధులు అనేక సవాళ్లను ఎదుర్కొంటున్నారని, వారి సమస్యల పరిష్కారానికి సంస్థ కృషి చేస్తోందని హామీ ఇచ్చారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో వృద్ధుల కోసం ప్రత్యేకంగా మెడికల్ క్యాంప్ ఏర్పాటుచేసి వైద్య పరీక్షలు నిర్వహించారు. అవసరమైన చికిత్సలు, వైద్య సహాయం అందించారు. సీనియర్ సిటిజన్ చట్టం కింద వృద్ధులకు న్యాయ సహాయం అందించడంపై కూడా అవగాహన కల్పించారు. జి.ఇందిరా ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

సచివాలయం ఉద్యోగులకు సన్మానం



సత్కారం పొందిన ఉద్యోగులు

జి.సిగడాం: విధి నిర్వహణలో అంకితభావంతో పని చేసినప్పుడు ప్రతి ఉద్యోగికి ప్రజల నుంచి గుర్తింపు వస్తుందని పెంట గ్రామ పంచాయతీ సర్పంచ్ పున్నాన సోనియా, ఎంపీటీసీ సభ్యురాలు మక్క శ్రీలత అన్నారు. పెంట గ్రామ సచివాలయంలో పనిచేస్తూ బదిలీపై వెళ్లిన ఉద్యోగులు రౌతు చైతన్య కుమారి, వావిలపల్లి మనోజ్‌కుమార్, సాకేటి ప్రసాద్, తలచింతల కుసుమ, ఇందుమతి, వల్లూరి అనసూయలను గ్రామస్తుల సమక్షంలో బుధవారం దుశ్శాలువలతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రతి ఉద్యోగి బాగా పని చేసి ప్రజాభిమానం పొందాలన్నారు. కార్యక్రమంలో నాయకులు పున్నాన అక్కలనాయుడు, మీసాల శ్రీనివాసరావు, మక్క శ్రీనివాసరావు, మక్క రామినాయుడు, పంచాయతీ కార్యదర్శి దుర్గారావు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

రక్తదానం.. ప్రాణదానం



శ్రీకాకుళం కల్చరల్: బ్లడ్ సెంటర్‌లో రక్తదానం చేస్తున్న దాతలు



శ్రీకాకుళం అర్బన్: రక్తదానం చేస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులు

శ్రీకాకుళం కల్చరల్: రక్తదానం చేసి ఆదపలో ఉన్నవారి ప్రాణాలను కాపాడాలని రెడ్‌క్రాస్ చైర్మన్ పి.జగన్మోహనరావు అన్నారు. జాతీయ స్వచ్ఛంద రక్తదాతల దినోత్సవం సందర్భంగా రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో బుధవారం రక్తదాన శిబిరాన్ని బ్లడ్ సెంటర్‌లో ఏర్పాటు చేశారు. 15 మంది దాతలు స్వచ్ఛందంగా వచ్చి రక్తదానం చేశారు. దాతలకు గోల్డ్ ప్లేటెడ్ మెడల్స్, సర్టిఫికెట్లు అందజేశారు. అనంతరం పీఎన్ కాలనీ సమీపంలో ఉన్న మహిళలకు రక్తదానంపై అవగాహన కల్పించి ప్రతిజ్ఞ చేయించారు. రెడ్‌క్రాస్ ప్రతినిధులు, గాంధీమందిరం సభ్యులు శాస్త్రి, పి.శ్రీకాంత్, కల్యాణచక్రవర్తి, కె.సత్యనారాయణ, పి.చైతన్యకుమార్, జి.రమణ, నందీశ్వరరావు, నక్క శంకరరావు, వాలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛంద రక్తదాతలకు అభినందనలు..

శ్రీకాకుళం అర్బన్: స్వచ్ఛంద రక్తదాతలకు పాదాభివందనమని లయన్స్ క్లబ్ శ్రీకాకుళం సెంట్రల్ అధ్యక్షురాలు డాక్టర్ పైడి సింధూర అన్నారు. జాతీయ స్వచ్ఛంద రక్తదాన దినోత్సవం సందర్భంగా నగరంలోని బలగ లయన్స్ బ్లడ్ బ్యాంకు ప్రాంగణంలో లయన్స్ క్లబ్ శ్రీకాకుళం సెంట్రల్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. లయన్స్ క్లబ్ కోశాధికారి బరాటం కృష్ణ చైతన్య, పి.సంతోష్, ఫల్గుణరావు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బగాది శ్రావ్య, లయన్స్ క్లబ్ శ్రీకాకుళం సెంట్రల్ కార్యదర్శి టిక్కం రామ్‌గోపాల్, సభ్యులు పాడుగు చరణ్, లయన్స్ బ్లడ్ బ్యాంకు మేనేజర్ సునీల్, సిబ్బంది, పాల్గొన్నారు.

బీజేపీ సర్కారుకు వ్యతిరేకంగా సంతకాల సేకరణ

శ్రీకాకుళం అర్బన్: భారత ఎన్నికల వ్యవస్థలో అనేక అక్రమాలు చోటుచేసుకున్నాయని, వాటిని కాంగ్రెస్ యువనేత రాహుల్ గాంధీ సాక్ష్యాధారాలతో సహా నిరూపించి దేశ ప్రజలకు ఎన్నికల కమిషన్‌కు తెలియజేసినా స్పందించకపోవడం దారుణమని కేంద్ర మాజీ మంత్రి డాక్టర్ కిల్లి కృపారాణి ధ్వజమెత్తారు. శ్రీకాకుళంలోని ఇందిరా విజ్ఞానభవన్‌లో బుధవారం ఏఐసీసీ, పీసీసీ పిలుపుమేరకు జిల్లా ఇన్‌చార్జి గాదం వెంకట త్రినాధరావు, కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో 'ఓట్ చోరీ గద్ది చోడ్' బ్రోచర్‌ను విడుదల చేసి సంతకాల సేకరణ ప్రారంభించారు. ఈ సందర్భంగా కృపారాణి మాట్లాడుతూ ప్రతి నియోజకవర్గంలో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా 15000 సంతకాల సేకరణ చేపట్టాలని కోరారు. అక్టోబర్ 15న ఏఐసీసీ, పీసీసీకి అందజేయాలన్నారు. సమావేశంలో కాంగ్రెస్ నాయకులు డాక్టర్ కిల్లి రామ్మోహన్‌రావు, సనపల అన్నాజీరావు, పూడి కిరణ్‌కుమార్, రెల్ల సురేష్, కరిమజ్జి మల్లేశ్వరరావు, మంత్రి నరసింహమూర్తి, తెంబూరు మధుసూదన్ రావు, కోత మధు, డాక్టర్ కవిటి గోపాలకృష్ణ, భద్రి సీతమ్మ, కొత్తకోట సింహాద్రి నాయుడు, కొత్తకోట లక్ష్మి, డి.గోవింద మల్లిబాబు పాల్గొన్నారు.

సీఐటీయూ జిల్లా సభలను విజయవంతం చేయాలి

ఎచ్చెర: సోంపేట మండల కేంద్రంలో ఈ నెల 4, 5 తేదీల్లో జరగనున్న సీఐటీయూ మహాసభలను విజయవంతం చేయాలని సంఘ జిల్లా కార్యదర్శి ఎన్వీ రమణ కోరారు. ఆరిణాం అక్కివలస శ్యాంపిస్టన్స్ వద్ద కార్మికులతో బుధవారం నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. పోరాటాల ఫలితంగానే కార్మికులకు పీఎఫ్, ఈఎస్ఐ, బోనస్, సెలవులు మెరుగైన వేతనాలు సాధించుకున్నామన్నారు. కార్మిక సంక్షేమాన్ని, భవిష్యత్తు కార్యాచరణ కోసం నిర్వహించే సమావేశాలకు కార్మికులంతా తరలిరావాలన్నారు. సమావేశంలో కార్మిక సంఘం నాయకులు ఆదినారాయణ, పి.దుర్గాప్రసాద్, సూర్యనారాయణ, అప్పలనాయుడు ఉన్నారు.

నేడు మాంసం, చేపల దుకాణాల బంద్

శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): ఈ నెల 2వ తేదీ గాంధీ జయంతి సందర్భంగా శ్రీకాకుళం నగరంలో చికెన్, మటన్, చేపలు, జంతువధశాలలను మూసివేయాలని మున్సిపల్ కమిషనర్ పి.వి.వి.డి.ప్రసాదరావు తెలిపారు. ఈ మేరకు బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఎక్కడైనా క్రయ, విక్రయాలు జరిపితే వారిపై రూ.5 వేల నుంచి రూ.10 వేలు అపరాధ రుసుం విధిస్తామన్నారు. ఈ విషయాన్ని కొనుగోలు, అమ్మకందారులు గమనించాలన్నారు. ఎక్కడైనా అమ్మకాలు చేస్తే తమకు ఫిర్యాదు చేయాలన్నారు.

జి.సిగడాంలో అన్నదానం

జి.సిగడాం: మండల కేంద్రంలో దుర్గాదేవి నవరాత్రులు సందర్భంగా బుధవారం భక్తులకు అన్నదానం కార్యక్రమాన్ని కమిటీ సభ్యులు చేపట్టారు. సుమారు ఐదు వేల మంది అన్నప్రసాదాన్ని స్వీకరించారు. అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు.

సన్మానం..

శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): స్వచ్ఛతాహీ సేవ-2025 కార్యక్రమంలో శ్రీకాకుళం నగరపాల సంస్థ పరిధిలో విధులు నిర్వహిస్తూ ఇటీవల ఉద్యోగ విరమణ పొందిన 13 మంది పారిశుద్ధ్య కార్మికులకు మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ పి.వి.వి.డి.ప్రసాద్‌రావు సత్కరించారు. మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పి.సుధీర్‌కుమార్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. పారిశుద్ధ్య కార్మిక సంఘాల నేతలు, ప్రజా ఆరోగ్య విభాగ ఇన్స్‌పెక్టర్లు, పర్యావరణ కార్యదర్శులు, మేస్త్రీలు, కార్మికులు పాల్గొన్నారు.